RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 166 శుక్రవారం ఏప్రిల్ 11 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH



# డాక్టర్ అవార్డు డి.మక్లకు

•ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.మక్ల కు డాక్టరేట్.

•ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది

•పిహెచ్డి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ అవార్డు

•చిన్నతనం నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించారు

• స్వస్థలం వెంకటాద్రిపాలెం గ్రామం, మిర్యాలగూడ

•పీహెచ్డీ డాక్టరేట్ పొందినందుకు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం



మనప్రజాప్రతినిధి//హయత్ నగర్:ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డి.మక్ల కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.సీనియర్ ప్రొఫెసర్ ఎన్. అనిల్ కృష్ణ పర్యవేక్షణలో "రిప్రజెంటేషన్ ఆఫ్ ట్రైబల్స్ ఇన్ ద సెలెక్టెడ్ ఇండియన్ నావెల్స్ ఇన్ ఇంగ్లీష్" అనే అంశంపై పరిశోధన చేసి పి హెచ్డి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ అవార్డు ను ప్రకటించింది. వీరి స్వస్థలం వెంకటాద్రిపాలెం గ్రామం, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా. ఈ గ్రామం నుండి పీహెచ్డీ డాక్టరేట్ పొందినందుకు వారి తల్లి డి. మంగి, సహధర్మ చారిని డి పద్మ, లు సంతోషం వ్యక్తం చేశారు. వారి సహకారం మరువలేనిదిగా పేర్కొన్నారు. అదేవిధంగా అన్నలు డి దశరథ, డి రవీందర్, మరియు చెల్లెలు డి పద్మ ఇతర కుటుంబ సభ్యులు, మిత్రులు గ్రామస్తులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రభుత్వ పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ బకలవాడలో పాఠశాల విద్య మరియు ఇంటర్ మరియు డిగ్రీ నాగార్జున కళాశాల మిర్యాలగూడ లో విద్యను అభ్యసించడం జరిగింది. ఎం ఏ ఇంగ్లీష్ ఉస్మానియా యూనివర్సిటీ,బీఈడీ,ఈ ఎఫ్ ఎల్ యు యూనివర్సిటీలో మరియు పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేయడం జరిగింది. మొదట 2009వ స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం లో పనిచేశారు. 2011 డిసెంబర్లో ఏపీపీఎస్సీ ద్వారా డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా ఉద్యోగం ఉంది మొదటగా బోధన్ మండలం నిజామాబాద్ జిల్లాలో డిసెంబర్ 2011 నుంచి జులై 2018 వరకుపని చేయడం జరిగింది. 2018 జూలైలో సాధారణ బదిలీలో భాగంగా రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2018 నుంచి 2024 ఆగస్టు వరకు పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు. గత సంవత్సరం 2024 సాధారణ బదిలీలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి ఇందిరా, అకాడమీ కోఆర్డినేటర్ నరసింహ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ మధు ధర్మపురి, లైబ్రేరియన్ ఆనందం దుర్గా ప్రసాద్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ వి శేఖర్, యాదయ్య మరియు ఇతరఅధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.